క్లుప్తంగా

రైతులు వనమూలిక మొక్కలు సాగు చేయాలి



మాట్లాడుతున్న పండిత్ శ్రీనివాస్

మిర్యాలగూడ: రైతులు వన మూలికలు సాగు చేస్తే, వైద్యులు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయుర్వేద వైద్యులు పండిత్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ హౌజింగ్ బోర్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయుర్వేద వైద్యంలో వన మూలికలు వాడుతారని, ప్రధానంగా గుండె జబ్బులు, కిడ్నీ, శ్వాసకోశకు సంబంధించిన వ్యాధులకు నారింజ, వసకొమ్ముల, అశ్వగంధ, శ్వేతనూని వనమూలికలు ప్రధానంగా ఉంటాయని, వీటిని చిన్నసన్నకారు రైతులు సాగు చేస్తే అధిక లాభాలు గడించవచ్చని తెలిపారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి



మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద దరఖాస్తు పత్రాలు అందజేస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్: 18 చేతి వృత్తుల వారు కేంద్రం అమలు చేసిన విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పథకం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ చిలుకూరి శ్యాం, కో కన్వీనర్ చిల్లంచర్ల అభి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో లబ్ధిదారులకు దరఖాస్తు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు తదితరులున్నారు.

సీపీఐ బలోపేతానికి కృషిచేయాలి

డిండి: సీపీఐ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం డిండి మండల పరిధిలోని తవక్లాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సీపీఐ కృషి చేసిందన్నారు. ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వంపై సీపీఐ ఒత్తిడి చేస్తుందన్నారు. సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి విజయేందర్‌రెడ్డి, వెంకటయ్య, చక్రీ, నవీన్, వెంకటేశ్వర్లు, రాములు, మల్లేష్, అనిత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామలింగాచారికి సన్మానం



రామలింగాచారిని సన్మానిస్తున్న ఎంపీటీసీ

చింతపల్లి: మండల పరిధిలోని కుర్రంపల్లి గ్రామానికి చెందిన శిల్పి పిట్టంపల్లి రామలింగాచారిని శుక్రవారం స్థానిక ఎంపీటీసీ ఎదిరిశెట్టి అనిత ఆధ్వర్యంలో గ్రామస్తులు సన్మానించారు. అయోధ్య శ్రీ రాముల వారి పాదాలను రామలింగాచారి తయారు చేసి, గ్రామానికి పేరు తీసుకువచ్చారని తెలిపారు.


తొలగించిన ప్రహరీని నిర్మించాలి



నిరసన తెలుపుతున్న స్థానికులు

మిర్యాలగూడ అర్బన్: ఎన్ఎస్పీ క్యాంపు ప్రహరీ తొలగించిన చోట తిరిగి నిర్మించాలని కోరుతూ వాకర్స్, క్రీడాకారులు శుక్రవారం గ్రౌండ్ వద్ద నిరసన తెలిపారు. గోడను తొలగించడంతో ఉదయం, సాయంత్రం సమయంలో వాకింగ్ చేసే వారికి అసౌకర్యంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాడి రాజు, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీయాదవ్, మోసిన్, లల్లు, క్రీడాకారులు గురుదేవ్ సుఖేందర్‌సింగ్, గురుప్రీత్ సింగ్, ఆసీఫ్, శ్రీనివాస్, అంజయ్య, లతీఫ్, బాబా, గౌడ్, గౌస్, జానిబాబా తదితరులున్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ అయోధ్య రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు శుక్రవారం రాముల వారి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్త అఖిల్, నెమ్మికంటి గోపి పాల్గొన్నారు.

పేదలందరికీ ప్రభుత్వ పథకాలు



మిర్యాలగూడ: ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్



హాలియా: పులిమామిడిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ: ఆరు గ్యారంటీ హామీలను అర్హులైన పేదలందరికీ అందించేందుకు ప్రజాపాలన చేపట్టినట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్ తండాలో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పేద బడుగు, బలహీనవర్గాలను పట్టించుకోకుండా పాలన కొనసాగించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డు లేనివారు నిరుత్సాహ పడొద్దని, తెల్ల కాగితంపై సైతం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాపాలన శనివారం ముగియనుండడంతో శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. చివరి రోజు ప్రతిఒక్కరి నుంచి దరఖాస్తు ఫారాలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు అందక అనేక మంది జీరాక్స్‌లు తీసుకుంటున్నారని, అందరికీ ప్రభుత్వ దరఖాస్తు ఫారాలు అందించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ హరిబాబు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2,517 దరఖాస్తుల స్వీకరణ

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మున్సిపాలిటీలో ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం 48 వార్డుల నుంచి 2,517 మంది దరఖాస్తులు చేసుకున్నారు. గత నెల 28వ తేదీ నుంచి ఇప్పటి వరకు మున్సిపాలిటీలో 28,085 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు.

సంక్షేమ పథకాల్లో అర్హులకు ప్రాధాన్యం

పెద్దవూర: సంక్షేమ పథకాల అమలులో అర్హులకు ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఎంపీపీ చెన్ను అనురాధాసుందర్‌రెడ్డి, సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపీడీఓ విజయకుమారి, నాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరి, వెంకయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

నిడమనూరు: అర్హులందరూ అభయహస్తం పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిడమనూరు మండలంలోని తుమ్మడం, వల్లభాపురం, వెనిగండ్ల, యర్రబెల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, యడవెల్లి రంగశాయిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కాగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా మండలానికి వచ్చిన కుందూరు జైవీర్‌రెడ్డిని సన్మానించారు. అదేవిధంగా తమను పర్మినెంట్ చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని రేగులగడ్డకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కుందూరు జైవీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం, కొండ శ్రీనివాసరెడ్డి, శివమారయ్య, నరేందర్ రెడ్డి, మట్టారెడ్డి, వల్లభ రెడ్డి, నూకల వెంకటరెడ్డి, అంకతి వెంకటరమణ, చామల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసయాదవ్, పురుషోత్తంరెడ్డి, దాసు, మోసాలశ్రీను ఏసయ్య, దేవదానం పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తాం

హాలియా: ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అందిస్తామని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని పులిమామిడి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీఓ లక్ష్మి, వైస్ ఎంపీపీ మాలే అరుణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, సర్పంచ్ ధర్మారెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండలంలోని గర్కనట్‌తండాలో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన మాట్లాడారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ కైకాబిక్షా నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణా నాయక్, నాయకులు సాగర్‌రెడ్డి, వల్లభ్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

త్రిపురారం: అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తుందని ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతి అన్నారు. శుక్రవారం త్రిపురారం మండలంలోని మాటూర్, కొణతాలపల్లి, బొర్రాయిపాలెం, రాగడప గ్రామాల్లో అభయహస్తం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల లబ్ధి కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వెంకట్రాం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ: అభయహస్తం పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఓ వీరారెడ్డి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండల పరిధిలోని బాదలాపురం గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, సర్పంచ్ పంతంగి శోభారాణి, ఉప సర్పంచ్ నల్లమేకల వెంకులు, పంచాయతీ కార్యదర్శి శైలజ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పూర్తి స్థాయిలో పథకాల అమలుకు కృషి

అడవిదేవులపల్లి: ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదిల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అడవిదేవులపల్లి మండలం మొల్కచర్లలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, వ్యవసాయ విస్తరణ అధికారి రావుల నరేష్, సర్పంచ్ పెరుమళ్ల శ్రీనివాస్, ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్‌రావు, జనార్దన్, హనుమంతు తదితరులున్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

చింతపల్లి: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 5వ రోజు చింతపల్లి మండల పరిధిలోని మోద్గులమల్లెపల్లి, సాయిరెడ్డిగూడెం, నెల్వలపల్లి, రోటిగడ్డతండా, వింజమూరు గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రాయినిగూడెంలో 183, మోద్గులమల్లెపల్లిలో 335, సాయిరెడ్డిగూడెంలో 274, నెల్వలపల్లిలో 433, రోటిగడ్డతండాలో 149, వింజమూరులో 113 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ యాదయ్య, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు..

హాలియా: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం అనుముల మండలంలోని అన్నారం గ్రామంలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, ఆర్ఐ శంకర్, సర్పంచ్ కట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కన్నెకల్లును మండల కేంద్రం చేస్తాం

మాడుగులపల్లి: ఎన్నికల హామీ మేరకు కన్నెకల్లు గ్రామాన్ని మండల కేంద్రం చేస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. మాడుగులపల్లి మండలంలోని కన్నెకల్లు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో తిప్పర్తి–ముకుందాపురం రహదారిని డబుల్ లేన్‌గా విస్తరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించగా త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు గనిపల్లి మోహన్, చింతరెడ్డి సైదిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాయకులు కాటేపల్లి వెంకన్న, బోడ యాదయ్య, ఆవుల వెంకన్న, చెన్నయ్య, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఏఈఓ వేణుగోపాల్, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



త్రిపురారం: మాటూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ పాండమ్మ



చింతపల్లి: వింజమూరులో తహసీల్దార్‌కు దరఖాస్తులు అందజేస్తున్న లబ్ధిదారులు



అడవిదేవులపల్లి: మొల్కచర్లలో దరఖాస్తులు తీసుకుంటున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్



మిర్యాలగూడలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీఓ వీరారెడ్డి

క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం



క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న ఎస్ఐ రంజిత్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి: క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయని గుడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం పెద్దఅడిశర్లపల్లిలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద మారెమ్మ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో దాతలు వడ్లపల్లి శేఖర్‌రెడ్డి, బొల్లు గోవింద్‌యాదవ్, వీరమల్ల సతీష్‌కుమార్, రమావత్ శ్రీనునాయక్, మారెమ్మ యూత్ సభ్యులు రమావత్ గోపి, రాగ్యానాయక్, హన్మంత్, లోక్యానాయక్, నరేందర్, నెల్సన్ తదితరులున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు

చింతపల్లి: మండల కేంద్రంలో పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, ఎంఈఓ గురువారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం అడపాల వాణి, రయీస్ ఉన్నిసాబేగం, జంగయ్య, పీఆర్టీయూ నాయకులు కిరణ్‌కుమార్, రవికుమార్, లక్ష్మణ్, వాసుదేవరెడ్డి, మల్లేశం, మల్లిఖార్జున్, అరుణ్‌కుమార్, శోభారాణి, సుజాత, జ్యోతిలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



సభ్యత్వ నమోదులో ఏఐఎస్ఎఫ్ నాయకులు

చింతపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్దీన్ కోరారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జావిద్, ప్రవీణ్, శ్రీకాంత్, శివాని, నందిని, శివ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి: యువత క్రీడల్లో రాణించాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామపంచాయతీలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదలో మృతి చెందిన కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన గంజి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, గుండెబోయిన లింగంయాదవ్, కేసాని లింగారెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, మారం రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దస్రూనాయక్, తులసిరాం, పంగ లాలయ్య, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

నాట్కో ట్రస్టు సేవలు సద్వినియోగం చేసుకోవాలి



చింతలపాలెంలో శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాట్కో ట్రస్టు ప్రతినిధి జీఎల్ఎన్‌రావు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): పేదల కోసం నాట్కో ట్రస్టు చేపడుతున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ ట్రస్ట్ ప్రతినిధి జీఎల్ఎన్‌రావు కోరారు. శుక్రవారం తిరుమలగిరి మండలంలోని చింతలపాలెం గ్రామంలో నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని పది మంది యువతులకు ట్రస్టు నుంచి ఉచితంగా కుట్టుమిషన్లు అందించినట్లు తెలిపారు. శిక్షణ మూడు నెలల పాటు కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో గుండాల రవి, అంగన్‌వాడి టీచర్ జయమ్మ, నాట్కో ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

నల్లగొండ : జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులకు ఉమెన్ ఎంపవర్‌మెంట్‌పై ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం వ్యాపారులకు అందిస్తున్న పీఎంజీఈపీ, ముద్ర రుణాలపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ ఇన్‌చార్జ్ ఎన్.అపర్ణ వివరించారు. బి.సత్యవతి, నవీన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్.హిమాజ, ఉపాధ్యాయులు నీలిమ, జ్యోత్స్న, లీలారాణి, హరిత, స్వాతి పాల్గొన్నారు.

వైభవంగా సుదర్శన నారసింహ యాగం



సుదర్శన నారసింహ యాగం నిర్వహిస్తున్న వేద పండితులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని సిద్ధార్థ కాలనీలో గల శ్రీ భూనీల సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సుదర్శన నారసింహ యాగం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ తిరువారాధన ద్రావిడ పారాయణం, పాశురానుసందానం జరిపించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సుదర్శన నారసింహ యాగం నిర్వహించారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద ఉన్న శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప మాలధారులకు మండ్ల రజిత, శ్రీనివాస్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి చిట్టిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బొడిగె సాంబశివగౌడ్, భూతరాజు సత్తయ్య, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్ధార్థ్, వరికుప్పల ఆంజనేయులు, అనీల్, సైదులు, విజయ్, అరవింద్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.

విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవరకొండ: డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు ఎర్ర ఆంజనేయులు కోరారు. ఈమేరకు దేవరకొండ విద్యుత్ శాఖ ఏడీ సైదులుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ దేవరకొండ మండలంలోని కొండభీమనపల్లి గ్రామంలో నిర్మించిన 544 డబుల్ బెడ్‌రూం ఇళ్లకుగాను 60 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించారని, కానీ విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయలేదన్నారు. ఆయన వెంట పోతెపాక ముత్యాలు ఉన్నారు.

ఎత్తిపోతల పథకాలపై ఎమ్మెల్యే ఆరా



ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఇంజనీర్లు

నాగార్జునసాగర్: నెల్లికల్లు ఎత్తిపోతల పథకంతో పాటు ఏఎమ్మార్పీ 8 ,9 డిస్ట్రిబ్యూటరీ పొడగింపునకు వరదకాల్వపై ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం, ఎడమకాల్వ వివరాలను ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం తనను కలిసేందుకు నాగార్జునసాగర్‌లోని తన నివాసానికి వచ్చిన సాగునీటిపారుదల శాఖ ఇంజనీర్లతో ఆయన మాట్లాడారు. నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పనులు ఎంతశాతం పూర్తి అయ్యాయి. పెండింగ్‌లో ఉన్న మేజర్ పనులు.. అప్రోచ్ కెనాల్ తదితర పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఈఈ జి.కరుణాకర్, డీఈఈలు ఎం.సీతారాం, ఎస్.శ్రీనివాసులు, ఎం.కేశవ్, క్షేత్రస్థాయి ఉద్యోగులు తదితరులున్నారు. వీరితో పాటు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఆ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను కలిశారు.

నేడు నందికొండ మున్సిపల్ సమావేశం

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ సమావేశం శనివారం జరగనుంది. కాగా.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టేందుకు గత డిసెంబర్‌లో కౌన్సిలర్లు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు 6న కౌన్సిలర్లు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. మున్సిపాలిటీలో 12మంది కౌన్సిలర్లు ఉండగా.. ముగ్గురు కాంగ్రెస్, 9మంది బీఆర్‌ఎస్‌కు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్‌కు చెందిన వారే చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌గా ఉన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీలో రెండు గ్రూపులు ఉండటంతో మొదటి నుంచి చైర్‌పర్సన్‌పై కౌన్సిలర్లు అసంతృప్తితో ఉన్నారు. నాలుగు సంవత్సరాల కాలం తర్వాత మాత్రమే అవిశ్వాసానికి అవకాశం ఉండటంతో ఇప్పటి వరకు ఆగారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇద్దరు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఒకరు అకాల మరణం చెందారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి గెలవడం, ప్రభుత్వం కూడా మారడంతో అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి నలుగురు కౌన్సిలర్లు ఉండగా, బీఆర్‌ఎస్ పార్టీకి ఏడుగురు కౌన్సిలర్లు ఉన్నారు. ప్రస్తుతం చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ మాత్రమే ఒకటిగా ఉండగా ఐదుగురు బీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లు మరో గ్రూపు కట్టారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతో ఈ ఐదుగురు అంటకాగుతుండటంతో అవిశ్వాసం అనివార్యంగా మారింది.

అక్రమ నిర్మాణాలు తొలగించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కొండమల్లేపల్లి: మండల పరిధిలోని కొల్‌ముతలపహాడ్ గ్రామంలో అక్రమంగా నిర్మించిన చర్చి, ఇతర భవనాలను తొలగించాలని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యదర్శికి బీజేపీ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సాంబశివగౌడ్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన చర్చి, ఇతర నిర్మాణాలను కూల్చివేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంపీటీసీ చెనగోని శివగౌడ్, కుంభం యాదగిరి, జితేందర్, భరత్, నెమ్మికంటి గోపి, కొత్త అఖిల్, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకం పరిశీలన



ముర్రెల్ చేపను పరిశీలిస్తున్న ఎన్జీ కళాశాల విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): క్షేత్రస్థాయిలో పరిశోధన చేయడం ద్వారా విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందని ఎన్జీ కళాశాల జువాలజీ ఇన్‌చార్జ్ ఎస్.శ్రీనాథ్‌పటేల్ అన్నారు. శుక్రవారం నల్లగొండ ఎన్జీ కళాశాలలోని పీజీ జువాలజీ విద్యార్థులు నడ్డివారిగూడెంలోని దేశీ ముర్రెల్ చేపల పెంపకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్‌పటేల్ విద్యార్థులకు చేపల పెంపకంలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ మోదాల మల్లేష్, సంతోష్‌కుమార్, సరిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.